తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల ప్రొ. జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్ మహబూబాబాద్
ఆదివారం
14 జూన్ 2026
పేజీలు - 8

# మిరుగు దాటినా.. కరువు ఛాయలు



**మిరుగు కార్తె దాటిపోయింది. కానీ ఆశించిన స్థాయిలో వానలు కురవకపోవడంతో దిలావర్‌పూర్ మండల రైతన్నల గుండెల్లో ఆందోళన మొదలైంది. ముఖ్యంగా వర్షాధార సాగునే నమ్ముకున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. "విత్తనం వేయాలా, వద్దా?" అనే మీమాంసలో పొలం గట్లపైనే కాలం గడుపుతున్నారు. ఉదయం లేచింది మొదలు సాయంత్రం వరకు ఆకాశం వైపే ఆశగా చూస్తున్నారు. నల్లటి మబ్బు కనిపిస్తే చాలు, వాళ్ల కళ్లలో మెరుపు. కానీ ఆ మబ్బు దాటిపోతే మాత్రం నిరాశే మిగులుతోంది.**

*- దిలావర్‌పూర్, జూన్ 13 (జనంసాక్షి)*

## రైతన్న ఆశలు ఆకాశం వైపే..

### బోరు ఉన్నోడికి పంట, లేనోడికి కంట

ఇదే సమయంలో బోరుబావుల సౌకర్యం ఉన్న రైతులు మాత్రం ధైర్యంగా అడుగు ముందుకేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే విత్తనాలు నేలపాలయ్యాయి. పత్తి, సోయా, కంది విత్తనాలు మొలకెత్తి, లేత ఆకులతో పంట పొలాలు పచ్చగా కనిపించాల్సింది పోయి ఇంకా బీడుగానే ఉన్న భూములు. వర్షం జాడ లేకపోయినా, డ్రిప్ పైపులతో బోరు నీటిని అందించి మొలకలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. "చేతిలో నీరుంటే చాలు, ఆకాశం వైపు చూడం" అంటున్నారూ.

**విత్తనం వేయాలా వద్దా?**

వర్షాధార రైతుల కథ వేరు. విత్తనం మూటలో ఉంది, వాన మబ్బుల్లో ఉంది. చేలో దుక్కి దున్ని, ఎరువు చల్లి సిద్ధంగా ఉంచారు. విత్తనాల మూటలు ఇంట్లో సిద్ధంగా ఉన్నాయి. ఒక్క పెద్ద వాన పడితే చాలు, ఒక్క రాత్రిలో విత్తనం పడుతుంది. కానీ ఆ ఒక్క వానే రావడం లేదు. "లక్ష రూపాయల విత్తనం కొని వేసినం. వాన పడకపోతే మొత్తం మాడిపోతది. అప్పు ఎట్లా తీర్చాలి?" అని వర్షాధార రైతు ఆవేదన. అందుకే వీళ్లంతా వాన కోసం ఎదురుచూపులే శరణ్యం అనుకుంటున్నారు. దీంతో మండలంలో సగానికి పైగా భూముల్లో ఇంకా సాగు మొదలుకాలేదు.

'వ్యవసాయం అంటే విత్తనం నాటిన దగ్గర్నుంచి గింజను అమ్మే వరకు ప్రతి రోజూ యుద్ధమే" అంటారూ రైతులు. "ఎరువుల ధర, కూలీల బాధ, చీడపీడల తిప్పలు ఒక ఎత్తైతే, వాన రాకపోవడం మిగతా 8లో..





## మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన

- **ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**
- **ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు శాలువాతో ఘన స్వాగతం పలికిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 13(జనంసాక్షి ):** మంచిర్యాల జిల్లాలోని గూడెం గుట్ట వద్ద శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులకు, అలాగే మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరీ లక్ష్మణ్, శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీ దండే విట్టల్,ఎంపీ వంశీకృష్ణ,ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు లను సుగుణక్క మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం దేవాలయ పునర్నిర్మాణం, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపు లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని సుగుణక్క తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## సింగరేణిని నాశనం చేసి ఇప్పుడు పరిరక్షణ అంటున్నారా?

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఫైర్
- డీఎంఎఫ్‌టీ, సీఎస్ఆర్ నిధులు సిద్ధిపేటకు మళ్లించారని ఆరోపణ

వార్త మెయిన్ 7లో



# ప్రేమ పెండ్లి... వింత లొల్లి

- **నన్ను మోసం చేశారు.. నా భార్యతో ప్రాణహాని ఉంది**
- **బాధితుడు రాకేష్ ఆవేదన**



**కొత్తగూడ జూన్ 13 (జనంసాక్షి) :** ప్రేమించి పెళ్లాడిన భార్య, ఆమె కుటుంబ సభ్యులు తనను మోసం చేశారని, ప్రస్తుతం తన భార్య నుండి తనకు ప్రాణహాని ఉందని భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి చాగంటి రాకేష్ ఆరోపించారు. శనివారం ఆయన కొత్తగూడ లో మీడియాతో మాట్లాడాడు. బాధితుడు రాకేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోగుళ్ళపల్లి గ్రామానికి చెందిన బిందు, రాకేష్‌లు గతంలో కలిసి చదువుకున్నారు. ఆ తర్వాత 2023లో జరిగిన ఒక శుభకార్యంలో ఇరువురు మళ్లీ కలుసుకున్నారు. అక్కడ మొదలైన వీరి పరిచయం కాస్తా ప్రేమగా మారింది. దీంతో 2024లో ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లయిన కొత్తలో వీరి దాంపత్య జీవితం సాఫీగానే సాగింది. ఈ క్రమంలో వీరికి ఒక పాప కు జన్మనివ్వడం, ప్రస్తుతం బిందు మళ్లీ గర్భం దాల్చింది. అయితే, గతంలోనే సదరు యువతికి వివాహమై విడాకులు తీసుకున్న విషయాన్ని మరుగున పరిచారని బాధితుడు తెలిపాడు. అయినా ప్రేమ అనే నమ్మకంతో కలిసిమెలిసి జీవితం గడుపుతున్న తరుణంలో... ఇదిలా ఉండగా, ఇటీవల వీరి కాపురం మధ్యలోకి మూడో వ్యక్తి ప్రవేశించడంతో భార్యాభర్తల మధ్య తీవ్రమైన గొడవలు మొదలయ్యాయి. ఈ వివాదం కాస్తా చిలికి చిలికి గాలివానలా మారి ప్రస్తుతం విడాకుల స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో భార్యను మోసం చేశాడంటూ జరుగుతున్న ప్రచారంలో పూర్తి వాస్తవం లేదని, అసలు తనను, తన కుటుంబాన్ని అమ్మాయి కుటుంబ సభ్యులే మోసం చేశారని మిగతా 8లో..

## పార్టీ బలోపేతానికి సభ్యత నమోదు కీలకం-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ జూన్13(జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సభ్యత నమోదు కీలకమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పేర్కొన్నారు. శనివారం రోజున మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన బోథ్ మండల నాయకుల సమావేశంలో భారీ ఉత్సాహంతో కార్యకర్తల విశేష స్పందన మధ్య బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని పార్టీ నాయకులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపునిచ్చారు.గ్రామాలు, వార్డులు మండల కేంద్రాల్లో విస్తృత ప్రచారం చేపట్టి ప్రతి ఇంటికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్తూ సభ్యత్వ నమోదు చేపట్టాలని సూచించారు. పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కీలకమని,ప్రతి కార్యకర్త కనీసం ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పించాలని నాయకులు కోరారు.బిఆర్ ఎస్ కుటుంబాన్ని మరింత విస్తరించే లక్ష్యంతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పి. నర్సారెడ్డి ప్రజాసేవ చిరస్మరణీయం: మంత్రి జూపల్లి

- నిస్వార్థ రాజకీయాలకు ఆయన నిలువెత్తు నిదర్శనం
- అభివృద్ధి, ప్రజాసేవలకే ఆయన జీవితాన్ని అంకితం చేశారు.



**నిర్మల్ బ్యూరో, జూన్, 13: (జనంసాక్షి)** ప్రజాసేవను జీవిత ధ్యేయంగా చేసుకుని నిస్వార్థంగా పనిచేసిన మహానేత పొద్దుటూరి నర్సారెడ్డి (నర్సన్నబాపు) సేవలు చిరస్మరణీయమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న పి. నర్సారెడ్డి విగ్రహానికి శనివారం ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజాప్రతినిధిగా, మంత్రిగా నర్సారెడ్డి అందించిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా ఆయన ప్రజలకు విశిష్ట సేవలందించారని గుర్తు చేశారు. స్వర్ణ ప్రాజెక్టు, దోనిగాం ప్రాజెక్టు, నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉట్నూర్ ఐటీడీఏ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన కృషి చేశారని మంత్రి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జీవించిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి మంత్రి జూపల్లి కృష్ణారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కుచాడీ శ్రీహరి రావ్,మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఏ ఎమ్ సి చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ నర్సంపేట డిపో అభివృద్ధికి ఉద్యోగులందరూ సహకరించాలి

### డిపో మేనేజర్ సరస్వతి



**నర్సంపేట జూన్ 13( జనం సాక్షి )** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపోలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డిపో మేనేజర్ సరస్వతి డిపో ఆవరణలో గేట్ మీటింగ్ నిర్వహించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నర్సంపేట డిపో అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం మరియు డిపో ఆదాయాన్ని పెంపొందించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. డిపో పురోగతికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉద్యోగులకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ అమృత . పాల్గొనగా, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చివరి విడుతకి చేరిన డిగ్రి అడ్మిషన్ల ప్రక్రియ




**వరంగల్ ఈస్ట్, జోన్ 13 (జనం సాక్షి)** వరంగల్ నుండి ఖాజిపేటకు వెళ్ళే మార్గంలో గల భట్టుపల్లి లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రి వరంగల్ ఈస్ట్ కళాశాలలో అడ్మిషన్లు ఏప్రిల్ నుండి ప్రారంభమయ్యాయని ఏప్రిల్ 15 నుండి అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటున్నారనీ ఇంకా ఎవరైనా ఆసక్తి గలిగిన విద్యార్థులు ముందు దోస్తు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. మూడవ విడుత దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువు ఈ నెల 15 తో ముగియనున్నందున ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో బిఏ, బీకాం, కంప్యూటర్ అప్లికేషన్స్ , బిజినెస్ అనలిటిక్స్ , బీఎస్సీ , ఎంపీసీ , ఎం ఎస్ టి సి ఎస్ , బి జెడ్ సి , ఎం బి జెడ్ సి గ్రూపులలో సీట్లు ఉన్నాయని తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఈ నెల చివరి లోగా తగిన ధ్రువీకరణ పత్రాలతో కళాశాలకు రావాలనీ వివరాలకు 7995010683 మరియు 7702676584 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## బాధిత బాలికకు మెరుగైన వైద్యం అందించాలి

### మహబూబాబాద్ జిల్లా రజక వృతిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య




**తొర్రూరు, జూన్ (జనం సాక్షి):** హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలిక కుటుంబాన్ని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాయకులు పరామర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా రజక వృతిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ...బాలికకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనకు బాధ్యుడైన నిందితుడిని వెంటనే రిమాండ్‌కు పంపించి, పోక్సో చట్టంతో పాటు హత్యాయత్నం/హత్య కేసులు నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత బాలిక భవిష్యత్ వైద్యం, పునరావాసం కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజాసంఘాలు, సామాజిక సంస్థలు తమ మద్దతును కొనసాగిస్తాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన సహాయ సహకారాలు అందించకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కుబీర్, జూన్ 13, (జనంసాక్షి):** కుబీర్ మండలం ఫకీర్ నాయక్ తండా సర్పంచ్ క్రాంతి కుమార్ తండ్రి, విశ్రాంత సెల్ టాక్స్ అధికారి వఘరావు చౌహాన్ మృతి పట్ల ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, (మాజీ ఎమ్మెల్యే) నారాయణ్ రావు పటేల్ సంతాపం వ్యక్తం చేశారు. వఘరావు చౌహాన్ మరణవార్త తెలుసుకున్న పటేల్ వెంటనే వారి నివాసానికి చేరుకుని, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పారు. ఒక నీతివంతమైన అధికారిగా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని ఈ సందర్భంగా పటేల్ కొనియాడారు. ఈ పరామర్శలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్ర, ఆత్మ చైర్మన్ వివేకానంద, మండల అధ్యక్షుడు బషీర్, బంక బాబు, చంద్రకాంత్, గంగారెడ్డి, సందీప్, లవకుష్, గంగరాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది



**నెరడిగొండ జూన్13(జనంసాక్షి):** రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్దకు చేరుకోగా, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగాపనిచేస్తోందన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ మౌలిక సదుపాయాల కల్పన తాగునీరు విద్య వైద్యం వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లామని,వాటి పరిష్కారానికి సానుకూల స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షేక్ సాహబ్‌పేట్‌లో కోతుల బెడదకు చెక్..

### 62 కోతులు పట్టివేత



**నిర్మల్ టౌన్,జూన్ 13:(జనంసాక్షి)** నిర్మల్ పట్టణంలోని వార్డ్ నెం. 7 షేక్ సాహబ్‌పేట్‌లో కోతుల బెడద నివారణకు చేపట్టిన ప్రత్యేక పట్టివేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 62 కోతులను పట్టుకుని కవ్వాల్ అటవీ ప్రాంతానికి సురక్షితంగా తరలించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కోతుల సమస్యను పరిష్కరించేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టగా, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ఆదేశాల మేరకు. పట్టుబడిన కోతులను అటవీ శాఖ నిబంధనల ప్రకారం అటవీ ప్రాంతంలో విడిచిపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సలేహ్ తబస్సుం (షాకిర్), శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానికులు మున్సిపాలిటీ చర్యలను అభినందించారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం

**చెన్నారావుపేట, జూన్ 13( జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న వేల మంది కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అడ్డరి రాజు అన్నారు.గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కరపత్రాన్ని మండలంలోని కోనాపురం గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల జీవోలో గ్రామపంచాయతీ కార్మికులను ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిర్లక్ష్యానికి నిరసనగా కొద్ది జీతం పని బారెడు అన్న చందంగా కార్మికుల పరిస్థితి మారిందన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలను గ్రామపంచాయతీ కార్మికులకుఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు గ్రామపంచాయతీ కార్మికులకు ఎందుకు ఇవ్వటం లేదని అన్నారు. ప్రభుత్వాల ఈ నిర్లక్ష్యాన్ని




పంచాయతీ కార్మికులతో పాటు ఇతర రంగాల కార్మికులు కూడా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈనెల 13 వరకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్లకు, ఎంపీడీవోలకు 22న కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల రవి, నీరటి కొమురయ్య, చిలువేరు కళ్యాణ్, ఇసంపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ

### అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్




**మహా ముత్తారం జూన్ 13 (జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ మహముత్తారం (అడవి ముత్తారం)పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, సీసీ కెమెరాల పనితీరు, పరిశుభ్రత తదితర అంశాలను అట్లా పరిశీలించి తగు సూచనలు చేశారు. స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించద్దని పోలీస్ సిబ్బందికి సూచించారు.ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శక పోలీసు సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు కృషి చేయాలని ఆదేశించారు. ఎస్సై రమేష్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# అయ్యా మా పెన్షన్ వస్తదా రాధా!!!

### ఫెసియలు రికగ్నిషన్ రాని వారి పరిస్థితి



**మల్హర్,జూన్ 13(జనంసాక్షి)** అయ్యో మా పెన్షన్ వస్తదా అని ఐరిస్ రాని లబ్దిదారులు అధికారులను అడుగుతూ ఆందోళన చెందుతున్నారు.మండల పరిధి లోని అన్ని గ్రామాలలో పెన్షన్ లబ్దిదారుల ఫెషియల్ రికగ్నిషన్, లైవ్‌ఆథెంటికేషన్ ప్రక్రియ ముమ్మరంగా మండల వ్యాప్తంగా జరుతున్నది.కానీ కొందరి ఐరిష్ రావడం లేదు. ఐరిస్ రాని వారి పెన్షన్ కట్ అవుతుందేమో అని పెన్షన్ దారులు ఆందోళన చెందుతున్నారు. ఐరిష్ రాని వారికి జిల్లా అధికారులు ఫింగర్ డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్స్ తీసుకోవాలి అని పెన్షన్ దారులు జిల్లా అధికారులను కోరుచున్నారు.ఇప్పటికి ఐనా సంబంధించిన ఉన్నత అధికారులు స్పందించాలని పెన్షన్ దారుల విజ్ఞప్తి చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**మహా ముత్తారం జూన్ 13 (జనం సాక్షి)** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. శనివారం ఎస్సై జి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని యామన్ పల్లి గ్రామానికి చెందిన కల్వచర్ల కొమురయ్య తండ్రి పోశయ్య వయసు 59 సంవత్సరాలు అను వ్యక్తి శుక్రవారం నిన్న అనగా సాయంత్రం 7:30 గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా యామన్ పల్లి గ్రామంలో బైక్ ఢీకొట్టగా తలకు తీవ్ర గాయం కాగా వెంటనే నిన్న రాత్రి 10 గంటలకు 100 పడకల ఆసుపత్రి భూపాలపల్లి లో మరణించినాడు దీనిపై అడవి ముత్తారం ఎస్సై జి రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఏర్పాటు





**హనుమకొండ ప్రతినిధి జూలై 13 (జనం సాక్షి ) :** శనివారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల ఇందిరా మహిళా డైరీ కార్యవర్గ సమావేశాన్ని శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.డైరీ ఆవశ్యకత, నిర్మాణం యజమాని బాధ్యతలు పాల ఉత్పత్తి,పాల మార్కెటింగ్ పై అవగాహన కల్పించడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ప్రాథమిక సొసైటీలోనా సభ్యత్వం నమోదు పెంపు,దామెరలో దాదాపు 10 ఎకరాల భూమి కేటాయించామని,తదితర అంశాలపై చర్చించారు.అలాగే ఈ డైరీ ఏర్పాటుకు రాష్ట్ర, యంత్రాంగ కృషి ఎంతో ఉందన్నారు.నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ఆడబిడ్డల రుణం తీర్చుకునేందుకు పరకాల ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీనీ అభివృద్ధి చేసుకుందాం అని,ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని, ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.త్వరలో గ్రామాలలలో పాల సేకరణ చేపట్టాలని, సబ్సిడీ ద్వారా గేదెలు కొనుగోలు, దాన,గడ్డి సేకరణ చేపట్టాలని అన్నారు.5 సం" నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ తో ఒప్పందం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను మహిళ డైరీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ డిజి స్కూల్‌లో విద్యా సంవత్సరం ప్రారంభం

### • నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి • కొత్త దృక్పథంతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి శ్రీకారం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి స్కూల్‌లో శుక్రవారం "ఎస్ఆర్ శిఖర్ 2026-27" పేరుతో నూతన విద్యా సంవత్సర ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విలువల పెంపు, నైపుణ్యాల అభివృద్ధి, విద్యా ప్రతిభను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గద్దం కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని భవిష్యత్ నాయకులుగా తీర్చిద్దడం పాఠశాల ప్రధాన లక్ష్యమన్నారు. "ఒక కొత్త ఆరంభం... ఒక కొత్త దృక్పథం... మరింత బలమైన రేపటి కోసం" అనే నినాదంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఎస్ఆర్ శిఖర్ 2026-27 కార్యక్రమం ద్వారా విద్యార్థులకు నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, స్వీయ క్రమశిక్షణ అలవర్చనున్నామని చెప్పారు. అలాగే హ్యాండ్‌రైటింగ్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్ పై శిక్షణ ఇస్తామన్నారు. డిజిటల్ డిసిప్లిన్, మొబైల్ వినియోగంపై అవగాహన, స్టడీ స్కిల్స్, లెర్నింగ్ టెక్నిక్స్, నాయకత్వ లక్షణాలు, జీవిత నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

**గంగారం జూన్ 13 (జనం సాక్షి)** మృతుడి కుటుంబాన్ని పరామర్శించి పెద్దకర్మ కు 6000 రూపాయలను ఆర్థిక సాయం సహాయం చేసినా గంగారం మండల కాంగ్రెస్ నాయకులు. మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు, యువనేత కుంజా సూర్య సూచనల మేరకు, గంగారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలంలోని పెద్దఎల్లాపురం గ్రామానికి చెందిన ఏసల్ల వినీపు ఇటీవల గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. వెంటనే తెలుసుకున్న గంగారం మండల కాంగ్రెస్ నాయకులు మృతుడు వినీపు కుటుంబాన్ని పరామర్శించి వారి పెద్దకర్మ కు అండగా 6000 రూపాయలను ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని దైర్యం చెప్పి, అర్హత గల ఎటువంటి ప్రభుత్వం పథకాలు అయినా వర్తించేలా చూస్తాం అని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలుగా అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమం గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, కోమట్ల గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గుంటా రామారావు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రదరపు కొమురయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండగాని శ్రీధర్, పార్టీ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు ప్రవీణ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్ను అశోక్, మండల నాయకులు నెల్లుట్ల కేశవులు, రాజు, ప్రదీప్, శ్రీకాంత్ యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు .



# కాళేశ్వరం ఆలయంలో శని త్రయోదశి పూజలు



**కాళేశ్వరం జూన్ 13 ( జనం సాక్షి ).** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం లో శని త్రయోదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పూజలు చేశారు. తెలుగు రాష్ట్రాల నుండే కాక మహారాష్ట్ర చత్తీస్గడ్ ల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి శని పూజలు జరిపారు. శని త్రయోదశి సందర్భంగా నవగ్రహ పూజలు 435, కాలసర్పదోష పూజలు 175, అభిషేకములు 126 జరిగినట్లు ఆలయ అధికారులు తెలిపారు. 4,59,200/-ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు. జూన్ 17 నుంచి ఆలయ పునర్ నిర్మాణ పనులు జరగబోతుండగా శని పూజలు , కాలసర్ప పూజలు నిలిపివేస్తారనే ప్రచారంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అయితే ఆలయ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ ఆదిముక్తేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శని పూజలు, కాలసర్ప పూజలు జరుపుతామని ఆలయ ఈవో మహేష్ తెలిపారు.

# రైతు సంక్షేమ పథకాలు అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర



**నడి కూడ జూలై 13 (జనం సాక్షి) :** నడికుడ మండలంలోని కౌకొండ గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి . విజయ్ చంద్ర పాల్గొన్నారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులకు అందించే వివిధ సంక్షేమ పథకాలు- రైతు భరోసా, రైతు బీమా, పీఎం కిసాన్ సబ్సిడీలు, పంటల నమోదు, పంటల అమ్మకాలు,పంట నష్టపరిహారం తదితర సేవలను పారదర్శకంగా అందించేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు.అదేవిధంగా, ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు ముందస్తుగా పత్తి విత్తనాలు విత్తడంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ శాఖ సూచించిన మేరకు తగిన స్థాయిలో 80-90 ఎం ఎం వర్షపాతం నమోదై భూమిలో తగినంత తేమ ఏర్పడిన తర్వాత మాత్రమే పత్తి విత్తనాలు వేయాలని తెలిపారు. జిల్లాలోని రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును త్వరితగతిన పూర్తి చేసుకోవడంతో పాటు, సరైన వర్షపాతం నమోదైన తర్వాత మాత్రమే పత్తి విత్తనాలు విత్తి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయాధికారి .విజయ్ చంద్ర ఆకాంక్షించారు.నడికుడ మండలంలోని కౌకొండ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి తో పాటుగా మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి భాస్కర్ తో పాటుగా గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ రురల్,జూన్ 13,(జనంసాక్షి)** జిల్లాలో శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో సమావేశమై జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

# 12 ఏళ్ల మోదీ ప్రభుత్వ పాలన - అభివృద్ధి, సంక్షేమానికి స్వర్ణయుగం..




**హనుమకొండ ప్రతినిధి, జూన్ 13 (జనం సాక్షి) :** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు హంటర్ రోడ్‌లోని వేదా బ్యాంక్వెట్ హాల్‌లో విలేకరుల సమావేశం మరియు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, పేదల సంక్షేమం, అంత్యోదయమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా పనిచేస్తోందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం తదితర అన్ని రంగాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. “వికసిత భారత్ -- 2047” లక్ష్య సాధనలో దేశం సరైన దిశలో ముందుకు సాగుతోందని తెలిపారు. నిరంతరాయంగా అత్యధిక కాలం ప్రధానమంత్రిగా సేవలందిస్తున్న నరేంద్ర మోదీ కి అభినందనలు తెలిపారుబీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ గాంధే మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా పయనిస్తోందన్నారు. మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ, 13 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 12 సంవత్సరాలు ప్రధానమంత్రిగా ప్రజాసేవలో నిలిచిన ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ అని అన్నారు.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం వంటి కీలక ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి స్వయంగా ప్రధాని మోదీ శంకుస్థాపన చేయడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావు పద్మ డా. కాళీ ప్రసాద్ పులి సరోత్తం రెడ్డి , రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కందగట్ల సత్యనారాయణ , జిల్లా ప్రధాన కార్యదర్శి డా. సంద్ర మధు , జిల్లా ఉపాధ్యక్షులు నర్మెట్ట శ్రీనివాస్ , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రత్నలక్ష్మి , కార్యాలయ కార్యదర్శి సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో కవి డా. బి. వెంకట్‌కు పద్యగాన సన్మానం



**నిర్మల్ రురల్,జూన్ 13,( జనంసాక్షి)** నిర్మల్‌కు చెందిన ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత, సంస్కృత భాషా ప్రచార సమితి ఆదిలాబాద్--నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి. వెంకట్ హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పద్యగాన సన్మానాన్ని అందుకున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలుగుభాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన “బాలరామాయణం” పుస్తకావిష్కరణ సభ, కవిసమ్మేళనంలో పాల్గొన్న వెంకట్ తన స్వీయ పద్యాలను ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్తల చేతుల మీదుగా ఆయనకు పద్యగాన సన్మానం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 51 మంది కవులు, కవయిత్రులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా తరపున పాల్గొన్న వెంకట్‌కు పలువురు సాహితీ, సాంస్కృతిక ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# చెట్టుని ఢీ కొట్టిన బైక్..



**ఇరువురికి తీవ్ర గాయాలు.**

**నూగూర్ వెంకటాపురం జూన్ 13(జనం సాక్షి ):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని బర్ల గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని జెల్ల కాలనీ వద్ద ప్రధాన రహదారి పై మధ్యాహ్నం సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల ప్రకారం భీమా జోగయ్య, ముస్కి కోశయ్య,అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న క్రమంలో జెల్ల కాలని మూల మలుపు వద్ద వాహనం అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టినట్లు తెలిపారు.ఇరువురు తీవ్రంగాగాయ పడ్డారు. సమాచారం అందిన వెంటనే క్షత గాత్రులను 108 అంబులెన్సు సహాయంతో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. గాయపడిన ఇద్దరు వ్యక్తులు చతీష్ ఘడ్ రాష్ట్రం, పామేడు ప్రాంతానికి చెందిన వారని గుర్తించారు .పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆటో కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే వినోద్‌కి వినతి పత్రం

**జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా**



**తాండూర్, జూన్ 13(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో ఆటో కార్మికుల సమస్యల పైన బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి కి పది డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చిన డి ఆర్ టి యు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అభి పాషా వారితోపాటు తాండూర్ మండల్ ఆటో యూనియన్ ఆటో కార్మికులకు ఆటో భవన్ నిర్మాణం కోసం ఒక 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని అడిగారు ప్రధానమైన డిమాండ్లు 2023 ఎన్నికల్లో వాగ్దానం చేసిన విధంగా సంవత్సరానికి 12,000 రూపాయలు వెంటనే మంజూరు చేయాలని ఆటో కార్మిక కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆజ్ఞత చేసుకుని చనిపోయిన ఆటోకారుల కుటుంబాలకు 20 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని తదితర వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలని ఆటో కార్మికుల సమస్యలను వర్షాకాల శాసనసభ సమావేశంలో ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి కానీ మన శాఖ మంత్రి దృష్టికి ఆర్థిక మంత్రిగారి దృష్టికి సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆవేదన వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం శ్రీనివాస్ అధికార ప్రతినిధి వేల్పుల శంకర్ పిల్లి ఆనంద్ తాండూర్ ఆటో కార్మికులు మరియు బెల్లంపల్లి ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా అనుకూల పోలీసింగ్‌కు ప్రాధాన్యత

**- డీసీపీ రాజమహేంద్ర నాయక్**




**పాలకుర్తి, జూన్13(జనంసాక్షి)** ప్రజలకు అనుకూలంగా వ్యవహరించే పోలీసింగ్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తామని జనగాం డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, కేసుల ఫైళ్లు, పోలీస్ స్టేషన్ నిర్వాహణ, పెండింగ్ కేసులు పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలీస్ కానిస్టేబుల్ డీజీపీ ఆదేశాలను తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును స్వీకరించి సత్వరమే పరిష్కరించే విధంగా పని చేయాలని అన్నారు. పోలీస్ శాఖపై ప్రజలకు విశ్వాసం పెరిగేలా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఆయన వెంట సిఐ జానకిరామ్ రెడ్డి. ఎస్సై పవన్ కుమార్ ఉన్నారు.

# ప్రజల భద్రత, సంక్షేమం కోసం పోలీస్‌శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది

- **జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ వారి సహకారంతో తిర్యాని మండల గిరిజన ప్రజలకు 87 సోలార్ లైట్ల పంపిణీ.**
- **కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్.**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 13(జనంసాక్షి ):** పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ ఆఫ్ స్మార్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో సోలార్ లైట్ల పంపిణీ కార్యక్రమం శనివారం తిర్యాని పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ నితికా పంత్ హాజరై తిర్యాని మండలంలోని పలు గ్రామాల ఆదివాసి ప్రజలకు 87 సోలార్ లైట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విద్యుత్ సౌకర్యాలు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో సోలార్ లైట్లు ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఆదాకు కూడా సోలార్ శక్తి దోహదపడుతుందని పేర్కొన్నారు. పోలీస్ శాఖ కేవలం చట్ట అమలు, శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా ప్రజల సంక్షేమం, భద్రత, సామాజిక అభివృద్ధి కోసం కూడా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన వంటి అంశాలపై నిరంతరం కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. సమాజ సేవలో భాగస్వాములవుతూ పోలీస్ శాఖతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రోటరీ క్లబ్ ఆఫ్ స్మార్ట్ హైదరాబాద్ ప్రతినిధులను ఎస్పీ అభినందించి, జ్ఞాపికలు అందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం సోలార్ లైట్లను లబ్ధిదారులకు పంపిణీ చేసి, వాటి వినియోగం, నిర్వహణపై అవగాహన కల్పించారు. ఇలాంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గిరిజనులకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, రోటరీ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ అనిత రెడ్డి, వెంకటేశ్వరి, రెబ్బెన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంజయ్, తిర్యాని సబ్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, లింగాపూర్ ఎస్ఐ సురేష్ , పోలీసు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

**సిహెచ్ వసంత మహిళా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు**



**గోవిందరావుపేట. జూన్. (జనం సాక్షి). 13.06.26.** మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని అనూహ్యంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సిహెచ్ వసంత. అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వసంత.మాట్లాడారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి మండల మహిళా కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించిన డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్, డిసిసి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్దాల నాగమణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు ఇర్ప విజయ. లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వసంత.మాట్లాడుతూ మహిళల్లో మరింత చైతన్యాన్ని తీసుకువచ్చి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఒక సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనానికి నిదర్శనమని పనిచేసే వారికి ఎప్పుడు అవకాశం ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మారు మారు మండల ప్రజానీకానికి.పార్టీ క్యాడర్కు కృతజ్ఞతలు తెలిపారు.

# అగ్ని వీర్‌కు ఎంపికైన సిద్ధార్థకు సన్మానం చేసిన సర్పంచ్ పాలకవర్గం



**టేకుమట్ల జూన్ 13 జనంసాక్షి** టేకుమట్ల గ్రామం నుండి ఆర్మీ (అగ్నివీర్ )కి సెలెక్ట్ అయిన అజ్మీరా సిద్ధార్థ్‌కి సర్పంచ్ మాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద గ్రామ పంచాయితీ పాలకవర్గం చే సన్మానిశించడం జరిగింది.దేశ సేవ చేయడానికి మా గ్రామం నుండి వెళ్లడం సంతోషకరం అని సర్పంచ్ అన్నారు. తదనంతరం సర్పంచ్ మాజి ఎంపీటీసీ ఆది సునీత రఘు సిద్ధార్థ్‌కి ట్రాలీ బ్యాగ్ ని బహుమతిగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లొ వార్డ్ సభ్యులు సుదర్శన్,పంచాయితీ కార్యదర్శి సాంబశివుడు, సిబ్బంది అశోక్, రమణయ్య, గ్రామస్తులు సరోత్తం తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్ మండలాన్ని సందర్శించిన ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మీ

- **అటవీ , రెవెన్యూ శాఖ అధికారులు కలిసి జాయింట్ సర్వేకు చర్యలు తీసుకోవాలి.**
- **రైతులు విత్తనాలు వేసుకునేందుకు అటవీ అధికారులకు విజ్ఞప్తి.**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 13 (జనంసాక్షి ):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలో గ్రామస్తులకు అటవీ అధికారుల మధ్య చర్చ విషయంలో ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి లింగాపూర్ మండలంలో పర్యటించారు. లింగాపూర్ మండలంలో అటవీ అధికారులు సర్వే చేసే క్రమంలో శాసన సభ్యురాలు అక్కడికి వెళ్లి వారితో చర్చించారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో అటవీ అధికారులు రైతులను ఇబ్బంది పెట్టకుండా విత్తనాలు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి సహకరించాలని సూచించారు. మండలంలోని అటవీ భూములను పూర్తిస్థాయిలో గుర్తించి, పోడు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి లింగాపూర్ మండల కేంద్రంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ భవనాలు సొంత భవనాలు లేని గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలోని మారుమూల గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని, ప్రధాన రహదారి నుండి గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య ఉన్న భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రెండు శాఖల అధికారులతో వెంటనే జాయింట్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వే సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వర్షాకాలం సీజన్ దృష్ట్యా రైతులు విత్తనాలు వేసుకునేందుకు ఆటంకం కలిగించవద్దని అటవీ అధికారులకు సూచించారు. ఈ సర్వే ద్వారా పోడు భూములు, పట్టా భూముల హద్దులు స్పష్టంగా తెలుస్తాయని అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా జాప్యం చేయవద్దని, ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అటవీ శాఖ జిల్లా , మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు



**తొర్రూరు జూన్ 12 (జనం సాక్షి):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు ఎన్సిటిఈ నిబంధనలకు అనుగుణంగా 2025 -1,సెప్టెంబర్ లో సుప్రీం కోర్ట్ తీర్పు వెలువడింది .దీనితో ఆందోళన చెందిన సర్వీస్ ఉపాధ్యాయులు 65 రివ్యూ పిటిషన్ వేశారు నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ ఆ రివ్యూలను కొట్టివేస్తూ 2028 ఆగష్టు 31 లోపు ఇన్ సర్వీస్ టీచర్స్ కు చివరి అవకాశంగా తీర్పు ఇచ్చినది. దీని ప్రకారం సర్వీస్ రిమూవ్ చేసే అవకాశం ఉంది.తెలంగాణలో 30000 మంది ఉపాధ్యాయులకు టెట్ పాస్ కావాల్సిన అవసరం ఉంది.ఇటీవల ప్రత్యేకంగా 2సార్లు టెట్ నిర్వహణ చేస్తామనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కాస్త ఊరట మాత్రమే.విద్యా హక్కు చట్టం అమలు ద్వారా టెట్ అంశం ప్రస్తావన జరిగింది.ఏప్రిల్ 1,2010 పూర్వం న్యాయ బద్దంగా నోటిఫికేషన్ వచ్చి నియామకం అయిన ఉపాధ్యాయులకు ఆనాడు టెట్ అవసరం లేదు స్పష్టంగా పేర్కొనడం జరిగింది .తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ లో టెట్ అర్హత ఆధారంగానే నియామకాలు జరుగుతున్నాయి.. ఏప్రిల్ 1,2010 ఆర్టిఇ రూల్స్ అనుగుణంగా ఎన్సిటిఈ టెట్ నిబంధనలు చేర్చింది. ఈ నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చింది. ఇది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు అన్యాయం కల్గిస్తుంది.గత 30 సంవత్సరాలనుండి ఉపాధ్యాయులు ఎంపిక చేసుకున్న విషయంలో భోదిస్తున్నారు. టెట్లో మాత్రం అన్ని విషయాలు కలిపి పరీక్షలు పెట్టడం జరుగుతుంది.భాషా ఉపాధ్యాయులకు, ఇతర సబ్జెక్టు ఉపాధ్యాయులు కూడా తమ బోధన కు సంబంధం లేని సబ్జెక్టు చదవి పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఉంది. అలాంటిప్పుడు ప్రత్యేకంగా టెట్ ఎన్ని సార్లు పెట్టిన ప్రయోజనం లేదనే భావన ఉపాధ్యాయుల్లో ఉంది.పైగా ఎన్సిఈఆర్టి, ఎస్సిఇఆర్టి ఆధ్వర్యంలో, దీక్ష నిష్ఠ,లాంటి అనేక ఆన్లైన్ వృత్యంతర శిక్షణ ఇస్తూనే ఉన్నారు.తద్వారా సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నేర్చుకుంటున్నారు. ఇది అసంబద్ధ నిర్ణయంగా తపస్ అనేక మార్లు ప్రభుత్వాలకు నివేదించింది .తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్డినేన్స్ తెచ్చి ఏప్రిల్ 1,2010 కన్న ముందు వేసిన నోటిఫికేషన్ ద్వారా నియమాలు అయినా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు నుండి మినహాయింపును కోరుకుంటున్నాము. తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంప్రభుత్వంను ఒప్పించేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎనగాండ్ల నాగిరెడ్డి తొర్రూరు మండల అధ్యక్షులు మేరుగు రమేష్, పెద్ద వంగర మండల ప్రధాన కార్యదర్శి కోడూరు మధుసూదన్ రెడ్డి, దంతాలపల్లి మండల గౌరవ గౌరవ అధ్యక్షులు తెమడ హరిబాబు, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, గూడూరు మండల కన్వీనర్ లింగాలమణి మొదలగు వారు పాల్గొన్నారు.

# జూన్ 14, ప్రపంచ రక్తదాతల దినోత్సవం విజయవంతం చేయండి




**నర్సంపేట. జూన్ 13 ( జనం సాక్షి)** రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ గత 21 సంవత్సరాలుగా రక్తదానం పై యువతకు అవగాహన కల్పిస్తున్న వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో, వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు ఏ.ఆర్ 2009 బ్యాచ్ (వరంగల్ సిటీ గార్డ్)లో పోలీస్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నాను. నేను 2005వ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపురం లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుకుంటున్న రోజులలో తేదీ. 28/08/2005 రోజున ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ లో మొట్ట మొదటి సారి రక్తదానం చేయడం జరిగింది. రక్తం దొరకకుండా ఎవరు ఇబ్బంది పడొద్దు. ఎవరు కూడా రక్తం దొరకకుండా చనిపోకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో " రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ" నేను ఈ రక్తదాన చైతన్య కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. 2005 సంవత్సరం నుండి నేను ఇప్పటి వరకు 37సార్లు (ఓ పాజిటివ్) రక్తదానం చేయడం జరిగింది. 2005 సంవత్సరం నుండి యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా నేను 5 రాష్ట్రాలు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా) రాష్ట్రాలలో (వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా) 1,00,000 మందికి పైగా యువతకు రక్తదానంపై అవగాహన కల్పించడం జరిగింది.గత 21 సంవత్సరాలుగా వివిధ అత్యవసర సమయంలో ఉన్నవారికి 18,469 మందికి, రక్తదాతల సహకారంతో ఉచితంగా రక్తాన్ని అందించడం జరిగింది. అత్యవసరం లో ఉన్న వారికోసం మరియు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకు 78 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కరోన (కోవిడ్ - 19) అత్యవసర సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి 235 మందికి ప్లాస్మా అందించడం జరిగింది. ఈ జూన్ 14, 2026 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా 18 సంవత్సరాలు పూర్తయిన యువతి ఒ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా ఉండాలని కోరుచున్నాను. ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉన్నవారు, స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునేవారు వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). 9490115105 సెల్ ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరు. అదేవిధంగా ఈ సందర్భంగా నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, వరంగల్ పోలీస్ శాఖకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు, రక్తదాతలకు నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆయన తెలిపారు.

# మైనర్ బాలికపై అత్యాచారం నిందితున్ని కఠినంగా శిక్షించాలి

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రైతు సంఘం కొండు బానేష్



**తాండూర్, జూన్ 13( జనం సాక్షి)** ఖమ్మం జిల్లా రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటన అత్యంత హేయమైనదని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, సమాజంలో రోజురోజుకు మైనర్ బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోవడం ఆందోళనకరమని, నిరుపేద రజక కుటుంబానికి చెందిన మైనర్ బాలిక పై అమానుషంగా ప్రవర్తించడం నరరూప రాక్ష సత్యమేనని, ఇటువంటి కామాంధులను సమాజంలో తిరిగే అర్హత లేదని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడికి ఉరిశిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం తక్షణమే 50 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు ప్రభుత్వ ఉద్యోగం, ఇల్లా స్థలం కేటాయించి ఆదుకోవాలని, నిందితుడి వెనక ఎంతటి వారు ఉన్న వదలకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు,

# ఖానాపూర్లో పోలీసుల స్పెషల్ డ్రైవ్



**ఖానాపూర్ జూన్ 13 (జనం సాక్షి)** నియోజకవర్గ కేంద్రంలో మైనర్ డ్రైవింగ్ పై ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. శనివారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఐదుగురు మైనర్లపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రులకు అవగాహన కల్పించామని అన్నారు. తల్లిదండ్రులు నిర్లక్ష్య ధోరణి వీడి పిల్లలకు వాహనాలు ఇచ్చి చట్టబద్ధమైన శిక్షకు అర్హులను చేయవద్దని ఈ సందర్భంగా ఎస్సై సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా పోలీసులు చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని మైనర్లు వాహనాలు నడిపినట్లయితే వారితోపాటు ఇతర కుటుంబాలకు కూడా ఇబ్బంది కలుగుతుందన్న విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్తో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# బ్యాండ్ వాయిద్య కళాకారులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

## మండల అధ్యక్షులు బండి శ్రీను



**గూడూరు,జూన్13(జనంసాక్షి ):** బ్యాండ్ కళాకారుల ఉపాధి కల్పన సాధనకై ఈనెల 16న, హైదరాబాద్ లో జరిగే సదస్సు కు తరలి వెళ్లాలని అసంఘం మండల అధ్యక్షులు బండి శ్రీను పిలుపునిచ్చారు.రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు శనివారం గూడూరు మండల కేంద్రంలోని అంగడి ఆవరణలో సంఘం నాయకులతో కలసి గోడ పత్రికలను ఆవిష్కరించినారు.ఈసందర్బంగా బండి శ్రీను మాట్లాడుతూ బ్యాండ్ వాయి ద్య కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం రూ,,1000కోట్ల ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి, హైదరాబాద్ లో కళాకారుల శిక్షణ కేంద్రాలకు స్థలాలు కేటాయించాలని,సంస్కృతిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులు జారీ చేయాలని,50 సంవత్సరాలు దాటిన కళాకారులకు నెలసరి పింఛను ఇవ్వాలని, ప్రమాదాల్లో మరణించిన కళాకారుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించి వారిని వారిని ఆదుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దోమ సారయ్య,ఉపాధ్యక్షులు ఎండీ అఫ్జల్,కోశాధికారి మైదం పాపయ్య,మాస్టర్లు తి రుగుమల్ల నగేష్,బొల్లెద్దు రాజశేఖర్,కల్తీ స్వామి, ఆగబోయిన వెంకన్న,పూనెం సంపత్,కల్తీ పాపారావు, వాసం చంద్రయ్య,దారం వీరయ్య,పెనక వెంకన్న,మండల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెట్వర్క్ లేక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా



**గంగారం జూన్ 13 (జనం సాక్షి)** గంగారం మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి ఏడిఓ విజయ్ చంద్ర వివిధ గ్రామాలను సందర్శించడం జరిగింది. ముఖ్యంగా గ్రామాలలో నెట్వర్క్ సంబంధిత విషయాల గురించి రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో రైతులతో హెచ్చిరొట్ట ఎరువుల వాడకం వలన లాభాలు, రసాయనిక ఎరువులు వాడకం వలన నష్టాలు, సేంద్రియ వ్యవసాయం గురించి తెలియ జేసారు. రానున్న కాలంలో ఎలినినో ప్రభావం వలన పంటల మార్పిడి తప్పనిసరి అని తెలియజేశారు. పప్పుదినుసు పంటల వలన రైతులు అధికంగా లాభాలు పొందవచ్చని సూచించారు. యూరియా అధికంగా వాడకుండా నానో యూరియవైపు మొగ్గుచూపాలని తెలియజేసారు. యూరియా యాప్ ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని తెలియజేశారు.యూరియా పిఏసి ఎస్ మర్రిగూడెం, గంగారం,గంగారం ఆగ్రోస్,ఓడిఎమ్ఎస్ పెద్ద ఎల్లాపురంలో తగినంత యూరియ అందుబాటులో ఉంచుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఏవో టెక్ కే రాజు, ఏఈఓ కిషోర్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# హరికృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ప్రధానోత్సవం



**తాండూర్, జూన్ 13( జనం సాక్షి)** హరికృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో , గోపాల్ నగర్ గ్రామంలో సీసీ కెమెరా ల ప్రధానోత్సవం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. పెద్దబోయిన శంకర్ మాట్లాడుతూ.. హరికృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఎన్నో సేవలు చేస్తూ, అలాగే మారు మూల పల్లెల్లో సిసి కెమెరాలు అన్నదానం ఇలా పలు రకాల సేవలు చేయడం అభినందనియమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. పెద్దబోయిన శంకర్ ఆర్ఎంపి , సర్పంచ్ గాట్ల నర్సయ్య , ఉప సర్పంచ్ సునీత -రాంమోహన్ , వార్డు సభ్యులు, గాజుల సురేష్, బుర్స బాయమ్మ, కంబాల బానయ్య, కాంగ్రెస్ నాయకులు గాజుల రమేష్, గాజుల తిరుపతి, మడే శంకర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకించండి

## బి. విజయ్ సారథి సిపిఐ జిల్లా కార్యదర్శి

**తొర్రూరు, జూన్ 13 (జనం సాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ తొర్రూరు మండల కౌన్సిల్ సమావేశం కామ్రేడ్ గణపురం లక్ష్మణ గారి అధ్యక్షతన లయన్స్ భవనంలో జరిగింది.లిఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథిలి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలుగా కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి,ఈరోజు నెహ్రూ గతంలో ప్రధానమంత్రిగా చేసిన పని దినాములను, మోడీ ప్రభుత్వం దాటిపోయిందని చెప్పేసి సంబరాలు చేసుకుంటున్నారు. ఈరోజు నిత్యవసర సరుకులు, గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుకుంటున్నాయి. ఈ విధంగా సామాన్య ప్రజల పైన అధిక భారం పడింది. పేద ప్రజల నడ్డి విరుస్తున్నరన్నారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించి, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని,లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయబడతామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన కేంద్ర ప్రభుత్వ నిధులను రాకుండా చేస్తూ కేంద్రం వివక్షతకు పాల్పడుతుందని అన్నారు. కార్మికులు సాధించుకున్న కులం నేల రాస్తూ మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ చట్టాలను తీసుకొని వచ్చి కార్మిక వర్గాన్ని ఇబ్బందులకు గురిచేస్తుంది అని అన్నారు. రాబోయే రోజుల్లో



మండలంలో పార్టీ విస్తృత పరిచి నూతన శాఖలు ఏర్పాటు చేయాలని, మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ జాతాలు నిర్వహించి గ్రామాలలో ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు ఓమ బిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్, మండల సహాయ కార్యదర్శిపెరబోయిన కిరణ్, , బూర్గు యాదగిరి, మంగళపెల్లి మల్లయ్య, చంద్రయ్య, బొల్లు వెంకన్న, కసాని వెంకన్న , కోటగిరి కృష్ణ, వెంకన్న,కృష్ణమూర్తి, పసుల యాకయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# సిపిఐస్ రద్దుచేసి ఓపిఐస్ అమలు చేయాలని మంత్రి జూపల్లికి వినతి



**నిర్మల్ జూన్ 13 (జనంసాక్షి)** సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు శనివారం తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) నాయకులు తమ డిమాండ్తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సెర్వార్ సత్యనారాయణ, పంతిక రేవంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భూమన్న లు మాట్లాడుతూ పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని, రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగులకు ఈహెచ్ఎస్ వర్తింపజేయాలని కోరారు. మంత్రి జూపల్లి సానుకూలంగా స్పందించి, సీపీఎస్ ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవేనని, సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు

# రైతులను నిలువు దోపిడీ చేస్తున్న డీఏపీ దందా - దళారుల ఆట కట్టించాలి

**గంగారం జూన్ 13 (జనం సాక్షి)** వ్యవసాయ శాఖ అధికారులు నిద్రమత్తులో ఉంటే, దళారులు పండగ చేసుకుంటున్నారు. కష్టపడి పంట పండించే రైతన్న నడ్డి విరుస్తున్నారు. ప్రభుత్వ ధర కేంద్ర ప్రభుత్వం డి ఏ పి బస్తా 50ఎస్త్ర ధర 1350 గా నిర్ణయించింది. దీనిపై భారీ సబ్సిడీ ఇస్తోంది. కానీ గ్రామాల్లో, ప్రైవేట్ షాపుల్లో దళారులు రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని 1650 నుండి 1800 వరకు వసూలు చేస్తున్నారు. బస్తాకు 300-450 అదనంగా వసూలు చేస్తున్నారు. విత్తనాలు వేసే టైంలో డి ఏ పి కొరత సృష్టించడం, కృత్రిమ కొరత చూపించి బ్లాక్‌లో అమ్మడం. రైతు పంట దశలో ఉండటంతో తప్పని పరిస్థితుల్లో కొనాల్సి వస్తోంది దీని వలన ఒక రైతు సాధారణంగా వరి, పత్తి పంటలకు ఎకరాకు 2 బస్తాల డి ఏ పి అవసరం దళారి చేతిలో మోసపోయి ఒక ఎకరానికి 900 రూపాయల నష్టం కాగా అదే 5 ఎకరాలు ఉన్న రైతు కేవలం డి ఏ పి మీదనే 4500 అదనంగా నష్టపోతున్నాడు. ఇది పెట్టుబడి పెరగడానికి, అప్పులు పెరగడానికి ప్రధాన కారణం. దీనికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యం మండల వ్యవసాయ అధికారులు, ఎన్ఫోర్స్‌మెంట్ టీములు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకపోవడం. కృత్రిమ కొరత స్టాక్ ఉన్నా లేదు అని చెప్పి, తర్వాత బ్లాక్‌లో అధిక రేటుకు అమ్మడం. సంబంధిత వ్యవసాయ అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించకపోవడం చాలా మంది రైతులకు ప్రభుత్వ ధర 1350 అని తెలియకపోవడం . ఇది కాక కొంతమంది దళారులు లింకింగ్ దందా డిఏపి కావాలంటే ఈ పురుగు మందు




కూడా కొనాలి అని 2000 రూపాయల నుండి3000 రూపాయల విలువైన అవసరం లేని మందులు అంటగట్టడం ద్వారా రైతు రోజుకు అప్పుల ఊబిలోకి వెళ్తున్నారని స్థానికంగా ఉన్న మేధావులు వ్యక్తం చేశారు. ఈ సమస్యలు పునరుద్ధరణ జరగకుండా ప్రతి మండలానికి ఒక విజిలెన్స్ టీమ్ వేసి ఆకస్మిక దాడులు చేయాలి. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువకు అమ్మిన షాపుల లైసెన్స్ వెంటనే రద్దు చేసి, కేసు పెట్టాలి. ప్రతి ఎరువుల షాపు ముందు స్టాక్ ఎన్ని బస్తాలు, ధర 1350 అని పెద్ద బోర్డు పెట్టాలి. బ్లాక్ మార్కెట్ దందా చేసిన వారిపై పిడి యాక్ట్ కేసు పెట్టి జైలుకు పంపాలి. రైతు చెమట చుక్క విలువ 1350 కాదు, అది వెలకట్టలేనిదని దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ గ్రామ రైతులను దళారీ దోపిడీ నుండి కాపాడాలని కోరారు..

# మేడారంలో విజయ సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**గోవిందరావుపేట. జూన్.( జనం సాక్షి). 13.06.26.** ఈనెల 29న తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో జరగబోయేలి విజయ సంకల్ప యాత్ర గోడపత్రికలను శనివారం మేడారం పుణ్యక్షేత్రంలో మహిళ ఉద్యమకారునిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లితెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మేకల, మాధవి,స్థానిక మహిళా ఉద్యమకారులు మాట్లాడుతూ లిఈనెల 29వ జరిగే విజయ సంకల్ప యాత్రనులి (జోగులాంబ) విజయవంతం చేయాలని సమ్మక్క. సారక్క. అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది,, ప్రాంతంలో ఉన్నటువంటి ఉద్యమకారులు తప్పకుండా ఈ యొక్క యాత్రకు హాజరై తెలంగాణ ఉద్యమకారుల ఐక్యతను చాటాలని కోరుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వనజ, సత్యలక్ష్మి, సంధ్య, రూపాదేవి,సుజాత రెడ్డి, దేవేంద్రారెడ్డి ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు యాస పూలమ్మ. మండల మహిళా అధ్యక్షురాలు యాస కళావతి, ఉపాధ్యక్షులు యానాల ఉపేంద్ర, సామ సరోజన.తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మండల సర్పంచుల ఫోరం ఎన్నిక

- అధ్యక్షుడిగా కిరణ్
- ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్





**పాలకుర్తి, జూన్ 13(జనంసాక్షి)** మండల సర్పంచుల ఫోరం (బీఆర్ఎస్) శనివారం ఎన్నికైంది. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ సర్పంచులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొండాపురం సర్పంచు గడ్డం కిరణ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడుగా, ముత్తారం సర్పంచు చింతకింది అనిత ఉపాధ్యక్షురాలుగా, లక్ష్మీనారాయణపురం సర్పంచు బోడిగె ప్రదీప్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా, కిష్టాపురం తండా గ్రామ సర్పంచు భానోతు రవీందర్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచుల సమస్యల సాధన కోసం కృషి చేస్తామన్నారు.

# హనుమాన్ దేవాలయానికి ఇరవై వేల విరాళం

## పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య



**మల్హర్,జూన్13 (జనంసాక్షి)** మండల పరదిలోని వల్లెంకుంట గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్థంబ పునః ప్రతిష్టాపన చేస్తున్న క్రమంలో ఆలయానికి పిఎ సి ఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య తన వంతు సహాయముగా 20016ల రూపాయలు విరాళంగా ఆలయానికి అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆ భగవంతుని కృప మీ కుటుంబానికి ఎల్లవేళలా ఉంటుందని ఆశీర్వదించారు.

# నర్సంపేటలో రిపోర్టర్‌పై దాడిని ఖండించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట జూన్ 13 (జనం సాక్షి ) :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో శాంతిభద్రతలను గాలికి వదిలేయడం వల్లనే నిన్న రిపోర్టర్‌పై దాడి జరిగినట్లు బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. వార్తా సేకరణ కోసం విధులు నిర్వహిస్తున్న రిపోర్టర్‌పై దాడి జరగడం నర్సంపేటలో శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతోందన్నారు.

దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత రిపోర్టర్‌కు న్యాయం చేయాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు. ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే ప్రయత్నాలను ప్రజాస్వామ్యవాదులు ఎప్పటికీ సహించరని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు,ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్ర బాబు, జిల్లాఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ ,పులిపాక అశోక్,శోభన్,సామల ప్రవీణ్,చిలువేరు అన్వేష్,గోస్కుల సందీప్ ,చందు,యశ్వంత్ మరియు తదితరులు పాల్గొన్నారు





# గంజాయి విక్రేతలు అరెస్ట్

**నూగూర్ వెంకటాపురం జూన్ 13(జనం సాక్షి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని రామచంద్రపురం జార కాలని సమీపంలో జామయిల్ తోట లో కొందరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై కె తిరుపతి రావు, పోలీస్ సిబ్బంది, క్లూస్ టీం, పంచులతో నిఘా ఏర్పాటు చేశారు . ముందస్తు సమాచారం ఉండటంతో జారకాలనీ దాటాక జామయిల్ తోట లో వారి కోసం వేచి చూస్తున్న సమయంలో సాయంత్రం 6:00 గంటల సమయంలో ముగ్గరు వ్యక్తులు ఆటోఇద్దరు , ద్విచక్ర వాహనం పై ఒక్కరు వచ్చి అనుమానస్పదంగా కనిపించారు.వారిని అపుటకు ప్రయత్నించి అపి ఆటోలో వున్న ఇద్దరిని, ద్విచక్ర వాహనం పై ఉన్నఒక వ్యక్తిని విచారించారు. వారి పేర్లు మంచర్ల అనిల్ కుమార్ తండ్రి వెంకటేశ్వర్లు, వయసు( 35) కులం,బెస్త గ్రామం సుందరయ్య కాలనీ విరభద్రవరం గ్రామ పంచాయతీ, వెంకటాపురం మండలం, కురసం సంతోష్ తండ్రి నాగేశ్వరావు, కులం ఎస్టీ, వయసు (32),వృత్తి ప్రయివేట్ జాబ్, గ్రామం రామచంద్రపురం, వెంకటాపురం మండలం, ఉయిక సురేష్ తండ్రి బాబురావు, కులం ఎస్టీ, వృత్తి ప్రయివేట్ జాబ్,గ్రామం రామచంద్రపురం, వెంకటాపురం మండలం, అని తెలిపారు. సిఐ ముత్యం రమేష్ మాట్లాడుతూ , పోలీస్ సిబ్బంది, పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి ముగ్గురు వ్యక్తులను అదుపులో కి తీసుకున్నామని అన్నారు . వారి వద్ద 25గ్రాముల గంజాయి, దాని విలువ సుమారు 1150/- రూపాయలు ఉంటుందని తెలిపారు. వారిని స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి కోర్టు లో హాజరు పరుస్తామని తెలిపారు.మండలంలో గంజాయి అక్రమ రవాణా పై చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. యువత గంజాయి మత్తులో పడి మీ భవిష్యత్తు నాశనం చేసుకో వద్దని తెలిపారు.

# మిరుగు దాటినా కరువు ఛాయలు

మరో ఎత్తు. ప్రకృతి కరుణించకపోతే ఆరుగాలం కష్టం బూడిదలో పోసిన పన్నీరే.”

మొత్తానికి దిలావర్‌పూర్ మండలంలో ఇప్పుడు రెండు చిత్రాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు బోరుబావుల ఆసరాతో మొలకెత్తిన పంటను కాపాడుకునే రైతులు, మరోవైపు ఒక్క చినుకు కోసం ఆకాశం వైపు దీనంగా చూస్తున్న రైతులు. రైతే రాజు అనే మాట నిజం కావాలంటే, ముందుగా ఆకాశరాజు కరుణించాలి. ఇక ముందైనా వానలు సకాలంలో కురిసి, రైతన్న మోములో చిరునవ్వు వెల్లివిరియాలని మనసారా కోరుకుందాం.

# ప్రేమ పెండ్లి... వింత లొల్లి

రాకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం తన భార్యతో తనకు ప్రాణహాని పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రక్షణ కల్పించాలంటూ బాధితుడు రాకేష్ కాటారం, భూపాలపల్లి పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తూ పిటిషన్, లీగల్ నోటీస్ సమర్పించినట్లు పేర్కొన్నారు. కొత్తగూడలో సైతం పిటిషన్ ఇవ్వడానికి వచ్చినట్లుగా బాధ్యతలు తెలిపాడు.

# నూతన ఎస్ఐకి సన్మానం

మహదేవపూర్: జూన్13 (జనంసాక్షి) మహదేవపూర్ మండల ఎస్సైఐ గా సాంబమూర్తి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భముగా స్థానిక సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ పాలకవర్గం శాలువాతో సన్మానించారు. సన్మానించినందుకు ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ. వాడు సభ్యులు గడ్డం స్వామి.చీర్లవంచ శేఖర్. నల్లభోగసమ్మయ్య. రాములు. మహమ్మద్ రహీముద్దీన్. పడాలమొగిలి. పాల్గొన్నారు.



# అమెరికన్ సామ్రాజ్య వాదానికి తలొగ్గి దేశ ప్రయోజనాలు తాకట్టుపెట్టిన మోడీ

- అంబానీ, అదానీల కోసమే ప్రజలపై ధరల బారాలు
- పెంచిన పెట్రోల్ డీజీల్ ధరలు తగ్గించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్



**బచ్చన్నపేట జూన్ 13 ( జనం సాక్షి) :** ప్రపంచ దేశాలపై అమెరికన్ సామ్రాజ్యవాద దాడి పెరుగుతుందని, అమెరికా సామ్రాజ్య వాదానికి తలొగ్గి దేశ ప్రయోజనాలను మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్ అన్నారు. శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఎస్ వి ఫంక్షన్ హాల్ లో సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ తరగతుల ప్రారంభ సూచికంగా ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పాల్గొని పార్టీ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ శిక్షణా తరగతులకు జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ప్రిన్సిపాల్ గా వ్యవహరిచగా అబ్బాస్ జాతీయ అంతర్జాతీయ పరిస్థితు పై క్లాసు బోధించారు. అనంతరం అబ్బాస్ మాట్లాడుతూ అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. దేశ సంపదనను అంబానీ అదానీలకు ఇస్తూ పేద, మధ్యతరగతి ప్రజలపై మాత్రం భారాలు మోపుతున్నారని విమర్శించారు.పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెట్టిందని అన్నారు. అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలతో దేశానికి జరిగే ప్రయోజనం ఏమీ లేదన్నారు. పైగా ఆ ఒప్పందాల ప్రభావం దేశంలోని కార్మికులు, రైతులపై తీవ్రంగా ఉంటుందని తెలిపారు. అమెరికా ట్రేడ్ ఒప్పందాల వివరాలను ఇప్పటివరకు పార్లమెంట్‌కు గానీ, దేశ ప్రజలకు గానీ తెలియజేయలేదని విమర్శించారు. ఈ చర్య దేశీయ పరిశ్రమలు, ఉపాధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. అన్ని వర్గాల జీవనోపాధిపై దాడి జరుగుతుందని అన్నారు. ఈ ఒప్పందాలపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడం దేశాన్ని అవమానపరచడమే కాక ప్రజాస్వామ్యానికి తీవ్రమైన హాని అని పేర్కొన్నారు.

దేశంలోని పార్లమెంట్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా తనకు అనుకూలమైన బిల్లులు పాస్ చేయించుకొని నియంతల పాలన సాగిస్తున్నదని అన్నారు. ధరల పెంపు తప్పా ప్రజా సంక్షేమ చర్యలేవి మోడీ తీసుకురాదన్నారు. బిజెపి విధానాలను వ్యతిరేకించడంలో కాంగ్రెస్ విఫలమైందని అన్నారు. ఎర్ర జెండా ఆధ్వర్యానా ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. రెండవ పూట మతం-మతోన్మాదం క్లాసును రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పెట్ల స్కైలాబ్ బాబు బోధించారు. వారు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా ఉపాధి హామీ చట్టాన్ని నేరుగార్చారని పేద కూలీల పొట్ట కొడుతున్నారని కూలీలను మభ్యపెట్టి రాముని పేరుతో భజన చేస్తున్నారని ఈ విషయంలో కాంగ్రెస్ సరైన తీరులో స్పందించకపోవడం శోచనీయమన్నారు. రైతాంగానికి ఉచిత విద్యుత్తు గృహాలకు పేదలకు దళిత గిరిజనులకు ఉచిత విద్యుత్తు రద్దు చేసేందుకే విద్యుత్ సవరణ బిల్లు తీసుకొచ్చారని ఇది రైతాంగం మనుగడకు ముప్పని అన్నారు. అను విద్యుత్ ఉత్పత్తిని ప్రైవేటుపరం చేసి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టేందుకే శాంతి బిల్లు తెచ్చారని ఇది ప్రమాదకరమైనదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, కారదర్శివర్గ సభ్యులు సాంబారాజు యాదగిరి, బొట్ల శేఖర్,జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్,మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు మునిగెల రమేష్,చిట్యాల సోమన్న, ఎండి అజరుద్దీన్, మండల కమిటీ సభ్యులు మిన్నలపురం ఎల్లయ్య రావుల రవీందర్ రెడ్డిపర్వతం నర్సింహులు ,బైరగొని బలరాములు, రామగళ్ల అశోక్ తాడెం రాములు ఇంజ ఎల్లయ్య,మన్నే లక్ష్మీ కల్పన, గాలయ్య బడేంగల బలరాములు గాలయ్య, గజ్వేల్ రమేష్, మనోహర్,కనకయ్య, లత కుమారి, మమత బుచ్చమ్మ,హంసవ్వ రాజేశ్వరి పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నెక్కొండ, జూన్ 13( జనం సాక్షి):** నెక్కొండ మండలం కేంద్రంలోని అమిన్‌పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త జన్ను నాగరాజు తండ్రి జన్ను బాబు అనారోగ్య కారణాలతో శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం అమిన్‌పేట గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆయన, జన్ను బాబు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి తన మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, కొమ్ము రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి, మాజీ ఉపసర్పంచ్ చిలుపూరి ఎల్లయ్య, కారింగుల సురేష్ గౌడ్, గై శోభన్, డెక్క చంద్రయ్య,కాడబోయిన కుమారస్వామి, పసులాది రమేష్, నకిరాకంటి అరుణ, యాకయ్య, ఈదునూరి వెంకన్నతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.